01ATP01FFF_01ATP01FFF.qxd 01-01-2023 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 02 జనవరి 2023 పేజీలు : 04

ప్రజల మదిలో సుస్థిర స్థానంలో ఉండాలన్నదే సీఎం జగన్ సంకల్పం

- దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు అమలు - నూతన పెన్షన్ల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జనవరి 1 ప్రభాతవార్త

ప్రజల మదిలో సుస్థితర స్థానంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని అందులో భాగంగానే దేశానికి ఆదర్శంగా నిలిచేలా విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరానికి నూతనంగా మంజూరైన పెన్షన్లను ఆదివారం నగర పరిధిలోని విద్యుత్ కళాభారతిలో లబ్దిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేల్లపాలనలోనే అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గతంలో ఎవరన్నా లబ్దిదారులు చనిపోతే తప్పా అర్హులకు పింఛన్లు అందే పరిస్థితి ఉండేదికాదన్నారు. దివంగత మహనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తొలిసారిగా అర్హత ప్రామానికంగా లబ్దిదారులందరికీ పింఛన్లు అందించి వృద్దులు, వితంతులు, వికలాంగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అదే స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులాలు,మతాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికీ పింఛన్లను అందిస్తుంటే అనర్హులకు పింఛన్లు అందిస్తే ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు కోర్టుకు వెళ్లాయన్నారు. దీంతో పింఛన్ల రీ వెరిఫికేషన్‌ప్రక్రియనుచేపడితే అదే ప్రతిపక్షాలు తమ అనుకూల మీడియా ద్వారా పెద్దఎత్తున పింఛన్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారానికి శ్రీకారం చుట్టారన్నారు. రీ వెరిఫికేషన్‌ప్రక్రియలో అర్హులెవరికీ పింఛన్లు తొలగించకపోగా నూతనంగా లబ్దిదారులను గుర్తించి ఈ నెల నుంచి రూ.2750 అందిస్తున్నామన్నారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు విశ్వశించే పరిస్థితిలో లేరన్నారు. లబ్దిదారులు కూడా ప్రతిపక్షాల కుట్రలను గుర్తించి ముఖ్యమంత్రిని అండగానిలవాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయ భాస్కర్,వాసంతి సాహిత్యతోపాటు పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు అధికారులు పాల్గొన్నారు.

గోనుగుంట్ల ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన అశేష జనవాహిని

ధర్మవరం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త

ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఇంట్లో నూతన సంవతస్ర వేడుకలుఅట్టహాసంగా జరిగాయి. ధర్మవరం పుట్టపర్తి, రాప్తాడు, నియోజక వర్గాల నుంచి తరలి వచ్చిన అశేష జనవాహిని నుంచి గోను గుట్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు అందుకున్నారు. గజ మాలలు, పుష్పగుచ్చాలు, పండ్లు, శాలువాలతో, జ్ఞాపికలతో జనం శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేకులను గోనుగుట్ల సూర్యనారాయణ ద్వారా కట్ చేయించి వాటిని తినిపించి శుభాభినందనలు తెలిపారు. ఉద యం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా వేల మంది జనం క్యూ కట్టారు. రాజకీయ పదవుల్లో ఉత్తమ పదవులు సాధజంచాలని, సమాజానికి ఉపయోగపడే నేతగాఎదగాలని జనం ఆకాంక్షించారు. నియోజకవర్గప్రజలకు ఆయన శుభాకాక్షలు తెలుపుతూ నూతన సంవత్సరం అనుకూలిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమస్యల రహిత నియోజకవర్గంగా వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో జనం అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రకాల ఆహార పదార్థాలతో భోజన ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు జనంలో చర్చనీయాంశంగా మారాయి. కాగా ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పటి కంటే ఈ సారి వేడుకల్లో అత్యధిక జనం పాల్గొనడం విశేషం.

కొత్త ఏడాది జిల్లా ప్రజలకు చక్కటి జ్ఞాపకంగా అందిద్దాం

- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఉద్యోగులతో పేర్కొన్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

నిబద్ధదతో పనిచేసి జిల్లాప్రజలకు కొత్త ఏడాదిచక్కటి జ్ఞాపకంగా అందిద్దామని జిల్లా కలెక్టర్ఎస్.నాగలక్ష్మి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నతాధికారులు, జిలా కలెక్టర్‌కు శుభాకాంక్షలుతెలియజేశారు. తనను వ్యక్తి గతంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉన్నతాధి కారులకు, జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిజేశారు.

నిరుద్యోగ భవితకు పరిశ్రమలతో పునాది వేస్తా..

- పరిశ్రమల స్థాపనే నా కర్తవ్యం - పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వంలో సానుకూల స్పందనతో ఒక నోడ్ అధికారికూడా ఏర్పాటు
- నేను చేపట్టిన బృహత్తర కార్యక్రమాలు దశల వారీగా పూర్తి చేస్తా - బెస్తరపల్లి కృష్ణమూర్తి

మాట్లాడుతున్న బెస్తరపల్లి కృష్ణమూర్తి, బెస్తరపల్లి కృష్ణమూర్తిని సన్మానిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం, జనవరి 1 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతం అని, కరువు కాటకాలతో అల్లాడుతూ.. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం నన్ను కలిచివేసిందని అందుకే నేను పుట్టిన ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగుల భవితకు పునాది వేసేలా పరిశ్రమలు తీసుకొస్తా అని బెస్తరపల్లి కృష్ణ మూర్తి పేర్కొన్నారు. ఆదివారం పార్వతి నగర్‌లోని ఎంపిడిఓ కార్యాలయం వెనుక భాగంలో జీకె వ్యక్తి గత స్థలంలో కళ్యాణదుర్గం అభివృద్ధిని కాంక్షించే జర్నలిస్ట్‌లు, ఆత్మీయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలను స్థాపించడమే కర్తవ్యంగా ముందుకు వెళ్తా అని అన్నారు. ఇప్పటికే డిసెంబర్ 6న భూముల పరిశీలన చేశామన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపామన్నారు. కంపెనీ ప్రతినిధులతో ప్రభుత్వ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నోడల్ అధికారిగా శైలజాను నియమించారన్నారు. దశల వారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అన్ని చేపడుతామన్నారు.

పరిశ్రమల స్థాపనకు జీకె కృష్ణమూర్తి కృషి అమోఘం పలువురు వక్తలు :

పలువురు వక్తలు మాట్లాడుతూ.. కరోనా విపత్కర సమయంలో అన్నదానం, శ్రీ అక్కమ్మ అమ్మవారి ఆశీస్సులతో మెట్టు వేయడం, ప్రభుత్వ ఆసుప్తరిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వంటి మంచి కార్యక్రమాలు బెస్తరపల్లి జీకె కృష్ణమూర్తి చేపట్టారన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న మహోన్నతమైన వ్యక్తి జీకె కృష్ణమూర్తి అని కొనియాడారు. ఇలాంటి వారు రాజకీయాల్లో రాణించి ఉన్నత పదవులు పొందితే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ల సర్పంచు కవితా బొజ్జన్న, చెర్పోల్లి సర్పంచు తిప్పేస్వామి, కళ్యాణదుర్గం వైస్ ఎంపిపి హనుమంతరాయుడు, శెట్టూరు మాజీ ఎంపిపి చిత్తయ్య, జర్నలిస్టులు, జికె యువసేన నాయకులు, పట్టణవాసులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధి పరుద్దాం

నూతన సంవత్సర కేక్‌కట్ చేస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ జిల్లా అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 01, ప్రభాతవార్త ప్రతినిధి:

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా శ్రీ సత్యసాయి జిల్లాను అభివృద్ధి బాటలో పయనింపచేద్దామని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో స్పందన హాలు నందు "హ్యాపీ న్యూ ఇయర్-2023" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌తో పాటు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమొక్కలు, పండ్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధి ప్రజల మన్ననలు పొందేందుకు సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామన్నారు. మనమంతా కనీవినీ ఎరుగని రీతిలో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, స్పందన తహశీల్దార్ గోపాలకృష్ణ, కలెక్టరేట్ ఎఓ, కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది, డిపిఓ విజయ్‌కుమార్, సిపిఓ విజయక్‌కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, జిల్లా గృహ నిర్మాణ శాఖ చంద్రమౌళి రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఇ రషీద్, డిపిఆర్ఓ వేలాయుధం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్‌బాషా, ఆర్‌డిఓ కరుణా సాగర్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, ఇన్‌చార్జ్ డిఇఓ యు.మీనాక్షి, డిసిహెచ్ఓ తిప్పేంద్రనాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివరంగ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్‌కు గులాబి అందించిన శుభాకాంక్షలు తెలుపుతున్న డిపిఆర్ఓ వేలాయుధం

నూతన సంవత్సర వేడుకల్లో ప్రముఖులు

పుట్టపర్తిటౌన్, జనవరి 01, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని వివిధ శాఖల అధికారులు, ప్రజలు, రాజకీయ నాయకులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కార్యాలయం నందు పెద్ద ఎత్తున అధికారులు, నాయకులు ఎమ్మెల్యేను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులను పేరుపేరున పలుకరిస్తూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే తెదేపా కార్యాలయం నందు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని నాయకులు, అభిమానులు పూమాలలు, బోకేలతో ముంచెత్తి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌ను పలువురు నాయకులు, అధికారులు, అభిమానులు పూలమాలలు, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జిరాకేష్‌ను న్యాయవాదులు, కలసి ఆయన చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెదేపా రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌ను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియేశారు. దీంతో జిల్లా కేంద్రం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,జనసందడితో కిటకిటలాడింది.

వార్త క్యాలెండర్‌ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం, జనవరి 1 ప్రభాతవార్త

2023 నూతన సంవత్సరం వార్త దినపత్రిక క్యాలెండర్‌ని ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీకి వార్త విలేఖరి బి.మల్లేసు, తన కుమారుడు బి.చారుహసన్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎస్పీ కూడా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

బిసీ వేల్ఫేర్ డీడీ చేతులు మీదుగా

అనంతపురం జిల్లా బిసి వేల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి, బీసీ రెసిడెన్సియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ సంగీత కుమారి, తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో రంగమ్మ, కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో మస్తాన్, బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ నాయుడు, బీసీ హాస్టల్ వార్డెన్లు, బీసీ వేల్ఫేర్ డీడీ ఆఫీస్ ఉద్యోగులు కలిసి ఆదివారం వార్త దినపత్రిక విలేఖరి బి.మల్లేసు ఆధ్వర్యంలో డీడీ నివాసం వద్ద క్యాలెండర్‌ని ఆవిష్కరించడం జరిగింది. ఒకరికి ఒకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

శ్రీచైతన్య ఏజీఎం చేతులు మీదుగా

నగరంలోని కమ్మబవన్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ఆదివారం శ్రీ చైతన్య విద్యానంధ్ర ఏజీఎం సుబ్బారెడ్డి వార్త దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు. అదే విధంగా ఏజీఎం వార్త విలేఖరి బి.మల్లేసు, తన కుమారుడి బి.చారుహసన్‌కి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా వార్త విలేకరి అక్కడ ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, ఉద్యోగులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

వార్త క్యాలెండర్లను ఆవిష్కరించిన పలువురు నేతలు

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి కృష్ణమూర్తి, పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

- ఆకట్టుకున్న న్యూ ఇయర్ వేడుకలు

అనంతపురం, జనవరి 1 భ్రాతవార్త బ్యూరో

కొత్త సంవత్సరం 2023లోకి అడుగుపెట్టడాన్ని పురస్కరించుకుని ఆదివారం వార్త జాతీయ దిన పత్రిక క్యాలెండర్లను వేరువేరుగాపలువురు నేతలు ఆవిష్కరించారు. రాప్తాడు శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి బికె.కృష్ణమూర్తి వేరువేరుగా వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించి వార్త దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి సామాజిక అభివృద్ధికి, ప్రజా సమస్యల సాధనకు నిరంతరం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక యాజమాన్యానికి వార్త సిబ్బంది, వార్త పాత్రికేయులకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి అనంతపురంజిల్లా ప్రజలకు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నేతల ఇంటి వద్ద న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్ని అంటాయి. వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు, కార్యకర్తలు పూలమాలలు, బొకేలతో వచ్చి నేతలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పడం విశేషం.

ఘనంగా ఎమ్మెల్యే మాలగుండ్ల జన్మదిన వేడుకలు

-ఎమ్మెల్యేకు ఆపిల్‌పండ్ల హారంతో సన్మానం

గోరంట్ల, జనవరి 1 ప్రభాతవార్త

ఆపిల్ హారంతో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వెంకటరమణపల్లి పంచాయతీ పెరుమాలపల్లి గ్రామానికి చెందిన సంపత్ కుమార్, సర్పంచు అశ్వర్థరెడ్డి ఆధ్వర్యంలో పెనుకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మాలగుండ్ల శంకర్ నారాయణను ఆదివారం ఆపిల్ పండ్ల హారంతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహేరబి, హైదర్‌వలి, ప్రభాకర్‌రావు, శంకర్‌రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు చౌడిరెడ్డి, మునీశ్వరప్ప, జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మద్దిరెడ్డి, రామాంజినేయులు, ఎల్ఐసి నారాయణస్వామి, నవీన్‌కుమార్, శివప్రసాద్‌రెడ్డి, నాగరాజు, మునీశ్వర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాటూరి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ జన్మదిన వేడుకలు, నూతన సంవత్సర వేడుకలను సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపల్లి పంచాయతీలోని ప్రజాప్రతి నిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

గోరంట్ల ముస్లిం మైనార్టీలు ఆధ్వర్యంలో..

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్య

గోరంట్ల మండలంలోని ముస్లిం మైనార్టీ నాయకులు ఆదివారం పెనుకొండలోని ఎమ్మెలే ్య స్వగృహంలో ఆదివారం జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్‌నజురుద్దిన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గోరంట్ల మండలం హైదర్‌వలి, అహ్మద్‌బాష, మీలాటరీ యాసిన్, గౌస్‌మొహిద్దిన్, షబ్బీర్, షాహిద్, తదితరులు కేక్ కట్‌చేసి మాలగుండ్లను గజమాలతో సత్కరించి నూతన సంవత్సర, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రఘువీరా దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ఫోటో అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 1 ప్రభాతవార్త

గోరంట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మడకశిర మండలంలోని నీలకంఠాపురంలో దేవాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డికి తన మనవరాలు కలిసి వున్న ఫోటో జ్ఞాపికను గోరంట్ల మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ అందచేశారు. నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను రఘువీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ చేతుల మీదుగా కట్ చేయించారు. అలాగే హిందూపురం సేవా మందిరంలో ఏఐసిసి మెంబర్ కెటి శ్రీధర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాగిమేకలపల్లి నరసింహులు, సోమందేపల్లి కన్వీనర్ గంగాధర్, లాయర్ సుదర్శన్‌రెడ్డి, నిషార్, లాయర్ లక్ష్మినారాయణ, బిక్కెనాయక్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు దుస్తులు పంపిణీ

దుస్తులు పంపిణీ చేస్తున్న నవీన్‌నిశ్చల్

హిందూపురం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త

ఏపి ఆగ్రోస్ చైర ్మన్ నవీన్‌నిశ్చల్ ఆదివారం నూతన సంవత్సరం పురస్కరించుకుని వైకాపా కార్యకర్తలకు తన కార్యాలయంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా వుంటానన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, పలువురు నవీన్‌నిశ్చల్‌కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

హిందూపురం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త

పోలీసుస్టేషన్ ముందు బైటాయించి నిరసన తెలుపుతున్న భక్తులు

రెండు రోజుల క్రితం అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్‌లో పోలీసులకు వినతిపత్రం అందచేసిన అనంతరం అయ్యప్ప మాలదారులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మేడం వరప్రసాద్ మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్‌కుమార్, ఠాగూర్, డిఇ రమేష్, తిరుమలేష్, మాలదారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం

స్వామివారికి పూజలు నిర్వహించిన దృశ్యం, హోమం నిర్వహిస్తునన్న మురళిశర్మ

హిందూపురం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీకంఠపురంలో వెలసిన శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో ఆదివారం చండీహోమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు మురళిశర్మ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా ఆలయంలో చండీ ఉపాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చివరిరోజు ఆదివారం బ్రాహ్మణ భోజనాది కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

వైభవోపేతంగా అనంతరాజు జన్మదిన వేడుకలు

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త

అనంతరాజును ఆపిల్ పూలగజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

రోళ్ళ జడ్పిటిసి సభ్యులు బి.అనంతరాజు జన్మదిన వేడుకలను రోళ్ళ మండలం హోట్టేబెట్టలో మరియు రోళ్లలోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకొన్నారు. అనంతరాజు పుట్టినరోజు నూతన సంవత్సరం జనవరి 1వతేది కావడంతో అనంతరాజు జన్మదిన వేడుకలు మరింత ప్రత్యేకతను సంతరించుకొంది. హోట్టేబెట్టలోని దేవాలయంలో ప్రత్యేకపూజలు చేయించిన అనంతరం అనంతరాజు అభిమానులు వేలాదిగా తరలి వచ్చి ఆపిల్ మరియు పూలతో తయారుచేసిన గజమాలను క్రేన్ సహాయంతో అనంతరాజుకు అలంకరించారు. రొళ్ల మండలంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు జరిపించి కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా పండుగలా జరుపుకొన్నారు. కేక్‌ను అభిమానులందరికి పంచిపెట్టారు. అనంతరం ఆయన అభిమానులు 66 మంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో లాయర్ రంగనాథ్, సికె నారాయణ, నాగరాజు, భోజేగౌడ, చంద్రప్ప, కాంట్రాక్టర్ రంగనాథ్, కాంతరాజు, నరసింహారెడ్డి, చెర్లోపల్లి శ్రీనివాస్ ,రాజు,రవి, నాగేష్, నాగేంద్ర, గోవిందరాజు, శ్రీరామన్న తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాసమూర్తి

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;

చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాసమూర్తి

మంగళగిరిలోకి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును తెదేపా రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసి డాక్టర్ శ్రీనివాసమూర్తి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

అమరాపురం, జనవరి 1 ప్రభాతవార్త

సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే ఈరన్న పుట్టిన రోజు సందర్భంగా అలాగే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు శాలువతో సత్కరించి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉగ్రనరసింహ, జయరామప్ప, పాండురంగప్ప విరుపనముద్రం ప్రకాష్. బిఎల్ ఆర్ వీరకేతరాయ, శివరం ఈశ్వరప్ప బసంపల్లి మల్లేష్, తిమ్మేగౌడ తదితరులు పాల్గొని ఆయనను సన్మానించారు.

మాజీ ఎమ్మెల్సీకి సన్మానం

అమరాపురం, జనవరి 1 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీని సన్మానం చేస్తున్న దృశ్యం

నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అమరాపురం మండల కేంద్రంలోని టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి శుభాకాంక్షలు తెలియజేసి వారిలో అమరాపురం మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, కన్వీనర్ గణేష్, రాష్ట్ర వాల్మీకి ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, మారుతి ప్రసాద్, నిరంజన్, హనుమంతు, మంజునాథ్, దాదాపీర్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొని అతనికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

- రొద్దం అయ్యప్ప మాలధారులు నిరసనలు

రొద్దం, జనవరి 1 ప్రభాతవార్త

స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మాలధారులు

అయ్యప్పస్వామి, శివుడు, విష్ణుమూర్తులపై అసభ్యకర మైన పదజాలాలతో వ్యంగ్యం గా మాట్లాడిన భారత నాస్తిక సమాజం అధ్యక్షుడు బైరి నరేష్‌పై పిడి యాక్ట్ అమలు చేసి కఠినంగా శిక్షించాలని రొద్దం మండల కేంద్రంలో అయ్యప్ప మాలదారులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వాములు వాల్మీకి చంద్రశేఖర్, ప్రసన్నకుమార్ వీరాంజినేయులు ఆధ్వర్యంలో రొద్దం మండల కేంద్రంలోని వైస్ఆర్ సర్కిల్ నుంచి పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత నాస్తిక సమాజం అధ్యక్షుడు బైరి నరేష్‌పై కేసు నమోదు చేయాలని రొద్దం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాల ధరించిన అయ్యప్పస్వామి మాలధారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎంపిపి, వైకాపా నాయకులు

ప్రత్యేక పూజలు దృశ్యం

అమరాపురం, జనవరి 1 ప్రభాతవార్త;

మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు వైకాపా నాయకుడు కెంకెర లక్ష్మీనరసింహమూర్తి సెల్యూన్ షాపును ఎంపిపి కెంకెకర ఈరన్న వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, సర్పంచ్ తిప్పేస్వామి, ఆలయ కమిటి చైర ్మన్ మంజానాథ్ మాజీ సర్పంచ్ సదాశివ తదితరుల సమక్షంలో సల్యూన్ షాపును ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసాకా నాయకులు వివిధ పార్టీల నాయకులుప్రతే ్యక పూజల్లో పాల్గొన్నారు. సెల్యూన్ షాపు యజమాని లక్ష్మీ నరసింహమూర్తి కుటుంబ సభ్యులు విచ్చేసి ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

శాసనకోటలో గుండె వైద్యశిబిరం

పరిగి, జనవరి 1 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని శాసనకోటలో ఆదివారం రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన గుండె వైద్య నిపుణులు డాక్టర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గుండె వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి బిపి, షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఇంటింటా నూతన సంవత్సర వేడుకలు

- కేక్ కట్ చేసి న్యూఇయర్‌కు స్వాగతం

ఎంపిపి గుర్రం వనజకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్, జెడ్పీటిసికు శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా కార్యకర్తలు

బత్తలపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా 2023 కు మండల వ్యాప్తంగా ప్రజలు ఇంటింటి సంబరాలు చేసుకుని, కేక్ కటిచేసి స్వాగతం పలికారు. శనివారం అర్ధరాత్రి వరకు మేలుకున్న వారు నూతన సంవత్సరాన్ని తమ స్నేహితులు, బంధువర్గాలకు శుభాకాంక్షలు పలుకుతూ కేరింతలు కొట్టారు. కేక్‌లు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఆదివారం ఉదయం నుండే చిన్నారులు తమ స్నేహితులకు చాక్లెట్లు పంచుతూ అనందంగా గడిపారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఇతర అధికారులకు తమ కిందిస్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలిపేందుకు ధర్మవరం తరలివెళ్లారు. మండలంలోని ప్రజలకు ఎంపిపి గుర్రం వనజ, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటిసి కోటి సుధ, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బయపరెడ్డిలు నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోరుకున్నారు. రూరల్ సిఐ మన్సూరుద్దీన్‌కు ఎస్ఐ శ్రీహర్ష, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీమంత్రి శంకరనారాయణకు శుభాకాంక్షలు తెలిపేందుకు వైకాపా నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు ఉదయం నుండే ఆయా గ్రామాలలోని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

చెరువులో మహిళ మృతదేహం లభ్యం

బత్తలపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

వెంకటరమణమ్మ మృతదేహం

మండలంలోని కట్టకిందపల్లి చెరువులో మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు కట్టకిందపల్లి చెరువులో ఒ మహిళ శవం తేలుతున్నది గుర్తించిన పశువుల కాపర్లు విఆర్ఏకు సమాచారమిచ్చారన్నారు. దీంతో విఆర్ఏ పోలీసులకు సమాచారమివ్వగా గ్రామానికి చేరుకుని చెరువులోని మృతదేహాన్ని బయటకు తీయించినట్లు తెలిపారు. మృతురాలి వద్దనున్న పర్సులో లభ్యమైన వివరాలను బట్టి ఆమె కదిరి మండలం కోటన్నగారిపల్లికి చెందిన గౌడుచెరువు నారాయణరెడ్డి భార్య వెంకటరమణమ్మ (53)గా తేలిందన్నారు. దీంతో వారి కుటుంభ సభ్యులకు సమాచారమివ్వగా వారి నిర్ధారించినట్లు తెలిపారు. చెరువులో దూకిన వెంకటరమణమ్మ ఒంటిపై ఎటువంటి గాయాలు లేకపోగా, నగలు సైతం అలాగే వున్నాయన్నారు. భర్త వదలివేయడంతో తమ్ముడి దగ్గరే వుంటున్నట్లు తెలిపారన్నరు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రైతు సమస్యలపై నిరంతరం పోరాటం

లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త

మాట్లాడుతున్న కాటమయ్య

రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షులు కాటమయ్య పేర్కొన్నారు. ఆదివారం లేపాక్షిలోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హిందూపురం, చిలమత్తూరు. లేపాక్షి మండలాలకు సంబంధించిన రైతులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వాలు చేయించుకోవాలని తెలిపారు. రైతుల సమస్యలు గ్రామీణ ప్రాంతాల నుండి పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం రైతులకు అందాల్సిన ప్రభుత్వ సహాయం సబ్సిడీలపై పోరాడాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆగ్రహించారు. ఈ సమావేశంలో శ్రీసత్యసాయి జిల్లా రైతు సంఘం కార్యదర్శి జెవి రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి, జిల్లా సహాయ కార్యదరి ్శ చలపతి, చిలమత్తూరు సిపిఐ సహాయ కార్యదర్శి బాలచంద్ర, నాయకులు, కార్యకర్తలు మూడు మండలాల రైతులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన లేపాక్షి

లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త

నంది విగ్రహం వద్ద భక్తులు

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి దేవాలయం ఆది వారం నూతన సంవ త్సరం సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల నుండి వందలాది వాహనాల్లో వేలాదిగా భక్తులు లేపాక్షికి తరలివచ్చారు. దీంతో వాహనాలను రహదారికి ఇరువైపులా ఆపాల్సిన పరిస్థితి ఏర్పడింది. భక్తులు ఒక్కసారిగా అధిక సంఖ్యలో రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నంది విగ్రహం వద్ద భక్తుల రద్దీ కనిపించింది.

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్పిటిసి ఉమేష్

అగళి, జనవరి 1 ప్రభాతవార్త

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

రాయలసీమ జిల్లాల్లో తెలుగు దేశం పార్టీ తరుపున విజయం సాధించిన ఏకైక జడ్పిటిసి ఉమేష్ నూతన వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరంతరం విలేకర్లు, యాజమాన్యం ప్రజాస్వామ్యం పరిరక్షణకు వార్త పరితపిస్తుందని, రాబోయే రోజుల్లో కూడా వార్త దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కుమారస్వామి, ఫైనాన్స్ నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన తేదేపానాయకులు

అగళి, జనవరి 1 ప్రభాతవార్త

ఎస్ఐ లావన్యను సన్మానిస్తున్న దృశ్యం

అగళి ఎస్ఐ లావన్యను నూతన సంవత్సరం వేళ అగళి తెలుగు దేశం పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని, శాంతి భద్రతలకు విఘాతం కారాదని తేదేపా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు శివకుమార్, నరసింహప్ప, షౌకతలి, లింగరాజు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

సరికొత్త లక్ష్యాలు, ఆశయాలతో కసికట్టుగా ముందుకు సాగుదాం : ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

పుట్టపర్తి, జనవరి 01, ప్రభాతవార్త

ఎస్‌పి కార్యాలయం నందు నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సరికొత్త లక్ష్యాలు, ఆశయాలతో ముందుకు సాగుదామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ పోలీస్ శాఖ అధికారులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌ను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయం నందు ఎస్‌పి కేక్ కట్ చేసి వచ్చిన అధికారులందరికీ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో శాంతిభద్రత పరిరక్షణే ధ్యేయంగా నేరాల నియంత్రణలో గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలను లక్ష్యాలుగా సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, ఎస్‌బి సిఐ రవీంద్ర రెడ్డి, డిసిఆర్‌బి సిఐ సుబ్బారావు, ఎఆర్ అడ్మిన్ ఆర్ఐ టైటాస్, సిసి రాఘవేంద్ర, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గరుడసేవలో పాల్గొన్న అడిషనల్ఎస్‌పి, ఎస్‌బి డిఎస్‌పి

గరుడసేవలో పల్లకీ మోస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 01, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశిని, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గడరుడ సేవలో ఆదివారం జిల్లా అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణ ప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డిలు పాల్గొని పల్లకీసేవ నిర్వహించారు. మండల పరిధిలోని ఇళ్ళవెంకటంపల్లిలో నిర్వహించి ఈ వేడుకలలో సోమవారం జరగనున్న ఉత్తద్వార దర్శనానికి భారీ ఎత్తున భక్తులు పాల్గొననుండడంతో ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశాల మేరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఒక సిఐ, ముగ్గురు ఎస్ఐలు, 70 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఐ జయనాయక్, ఎస్ఐ కె.ఎం.లింగన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిఇఓచే డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 01, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎస్‌సి, ఎస్‌టి మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో 2023 సంవత్సరం ఆంగ్ల నూతన క్యాలెండర్‌లను ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓకు ఆ సంఘం నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పుట్టపర్తి ఎంఇఓ వెంకటరమణనాయక్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాల్‌నాయక్, అనంతపురం జిల్లా అధ్యక్షులు తారా చంద్రనాయక్, రాష్ట్ర కోశాధికారి భవానీ శంకర్, ప్రధానోపాధ్యాయులు సాయిప్రసాద్, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించి పెనుకొండ డిఎస్‌పి

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి

గోరంట్ల, జనవరి 1 ప్రభాతవార్త

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను పెనుకొండలో ఆదివారం డిఎస్‌పి హుస్సేన్‌పీరా, గోరంట్ల సిఐ సుబ్బరాయుడు, పెనుకొండ సిఐ కరుణాకర్ చేతుల మీదుగా గోరంట్ల మండల వార్త రిపోర్టర్ ఎ.వి శివారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ

కార్యకర్తల మధ్య కేక్‌కట్ చేసిన మాజీ శాసనసభ్యులు ప్రభాకర్‌చౌదరి

- ఉదయం 6 నుంచే హాజరైన ప్రజలు

అనంతపురం అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా కార్యకర్తల, అభిమానుల కోలాహలం మధ్య మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రాకర్ చౌదరి 60 కెజిల భారీకేక్ కట్ చేశారు. ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉదయం 6 నుంచే నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయానికి చేరుకున్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంగా పనిచేసి తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తేవడానికి కార్యకర్తలు శ్రమించాలన్నారు. నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేస్తే ప్రజల కష్టాలన్ని తీరిపోతాయని, రాష్ట్ర అభివృద్ధి బాటలో పయనిస్తుందని పేర్కొన్నారు. నగరంలో తాను శాసనసభ్యునిగా చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందని కార్యకర్తలు ధైర్యంగా ప్రజలకు చెప్పాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో అందరి ఆకాంక్షలు ఆశయాలు నెరవేరాలని, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, రాష్ట్రకార్యదర్శిలు ఆదినారాయణ, దేవర్ల మురళీ, నగరాధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, మైనార్టీ అధ్యక్షులు సాలాం బాషా, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, తెలుగు యువతప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్; బిసి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటనారాయణ, నగర కార్యదర్శి ముక్తియార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి పెద్దమారెప్ప, ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగినాగ, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మాజీ కార్పోరేషన్ డైరెక్టర్ బుల్లే శివబాల, ఈడిగన సాధికారిక సమితి రాష్ట్ర నాయకులు గోపాల్‌గౌడ్, బిసి సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, తెలుగు యువత నాయకులు బొమ్మినేని శివ, కూచి-హరి తదితరులు పాల్గొన్నారు.

భారీ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

పెన్షన్లు పంపిణీ చేసిన తోపుదుర్తి నయనతారెడ్డి

ఆత్మకూరు, జనవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల జడ్పీ హైస్కూల్ నందు ఆదివారం సర్పంచ్ వరలక్ష్మి ఆధ్యక్షతన పెన్షన్లు పంపిణీ కార్యాక్రమంను ఏర్పాటుచేయడం జరిగింది.ఈ సమావే శంకు ముఖ్యఅధితిగా తోపుదుర్తి నయనతారెడ్డి పాల్గొన్నారు. మెదటగా నయనతారెడ్డి, ఎంపిపి హేమలత,వరలక్ష్మి కలిసి సియం జగన్మోహన్‌రెడ్డి చిత్రపట్టానికి పాలాభిషేకం చేసి,కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా తోపుదుర్తి నయనతారెడ్డి మాట్లాడుతూ వృద్ధులు, వితంతువు, వికలాంగులు, పెన్షన్ తీసుకో వాంటే రోజుల తర బడి పంచాయితీ కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఉండేదని నేడు అందుకు భిన్నంగా తెల్లవారుజామునే ఇంటి వద్దకే వెళ్లి ఫింఛన్లు పంపిణీచేస్తున్న వ్యవస్థను తీసుకువచ్చి అవ్వ,తాత కళ్లలో వెలుగులు తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కొనియాడారు. అంతేకాకుండా గతంలో ఇచ్చిన మాట మేరకు దశల వారిగా ఫింఛన్లు మెత్తాన్ని పెంచుతూ ఈ నెల 2500 నుండి 2750 రూపాయలకూపంచి నేటి నుండి పెంచిన ఫించన్లను,కొత్త మంజూరైన వారికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిసున్నారు. అర్హులైన వారి ఫించన్లను తొలగించడం లేదని కేవలం రీవెరిఫికేషన్ ప్రక్రియ మాత్రమే కొనసాగుతోందన్నారు.వచ్చే యేడాది నుండి ఫింఛన్లు 3000లకు పెంచడం జరుగుందన్నారు.రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలన్న,సాయం కావాలన్న ముఖ్యమంత్రికి మన మందరం అండగా ఉండాలని,రాబోవు ఎన్నికల్లో ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమ ంత్రి చెయుటకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ కొండన్న,ఈఓఆర్‌డి సత్యబాబు, వైఎస్ఎంపిపి నీలిమ, విజయ్ కుమార్,వై ఎస్ఆర్ నాయకులు బాలపోతన్న, చంద్రశేఖర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఫణిరెడ్డి, అతికిరెడ్డి,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పించన్లును పంపిణీచేస్తున్న నయనతారెడ్డి

కేక్ కట్‌చేస్తున్న నయన తారెడ్డి, యంపిపి హేమలత, నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పామిడి, జనవరి 01 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి నుండే యువత రోడ్లపైకి చేరుకుని 2022కు టాటా చెబుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బేకరీస్ ముంగిటకు యువత రావటం పెద్దఎత్తున సందడి చోటుచేసుకుంది. ఎక్కడ చూసినా యువత నూతనోత్సాహంతో కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లను కటౌచేసి ఒకరికొకరు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకుని చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. దేశానికి అనేక సేవలను అందించిన మహోన్నతులను కోల్పోయామని వారి ఆశయా లను మాత్రం విద్యార్థులు, యువత గుర్తించుకుని నూతన సంవత్సరంలో ఒక గొప్ప విజన్‌తో అడుగుపెట్టి బాధ్యగ కలిగిన పౌరులుగా ఎదుగుతూ సమాజా భివృద్ధికి పాటుపడుతూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఇదిలా వుండగా శ్రీ చైతన్య పాఠశాలలో సిఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ప్రతివిద్యార్థి నూతనో త్సాహంతో ఒక ప్రణాళికాబద్ధమైన విద్యాభ్యాసాన్ని క్రమశిక్షణను అలవర్చుకుని గురువులు, తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని వారు సూచించారు.

విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న సంతోష్‌రెడ్డి

బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న 425.50 క్వింటాల్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టి వేత

అనంతపురం క్రైం, జనవరి 1 ప్రభాతవార్త

అక్రమంగా సేకరించి నిల్వ ఉంచిన, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న 425.50 క్వింటాల్ల ప్రజా పంపిణీ బియ్యాను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు పాల్పడుతున్న ఒక లారీ డ్రైవర్, పైలట్‌గా వ్యవహరిస్తున్న కారు డ్రైవర్‌ను పట్టుకునిరాప్తాడు పోలీసులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. వివరాల మేరకు.. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం విఅండ్ఇ డిఎస్పీ జి.వీరారాఘవరెడ్డి పర్యవేక్షణలో సిఐ పి.సాయిప్రసాద్, ఎస్ఐ పి.శేషగిరి, ఎఇఇ టి.కుళ్లాయిరెడ్డి, టి.లక్ష్మినరసిం హులు, డిటి రాప్తాడులు పక్కా రాబడిన సమాచారంతో శనివారం 1/01/2023 ఉదయం 5:00 గంటలకు, రాప్తాడు సర్కిల్, జాతీయ రహదారి-44 రాప్తాడు వద్ద దాడులు నిర్వహించి 425.50 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం, లారీ నెంబర్ ఎపి 39-టిటి-3478, కారు నెం.ఎపి16సిజి3789ను సీజ్ చేశారు. తాడిపత్రి అల్లాబకాష్ 42సంవత్సరాలు సన్ ఆఫ్ టి.కుళ్లాయప్ప (లారీ డ్రైవర్), 2.డి.జయపాల్‌రెడ్డి (కారు డ్రైవర్). విచారణలో, అనంతపురంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రైస్ మిల్లు యజమాని (3) ఎం.సురేష్ కుమార్ సూచనల మేరకు తాము చెప్పిన మిల్లులో బియ్యాన్ని లోడ్ చేసినట్లు డ్రైవర్ తెలిపారు. ఎం.సురేష్‌కుమార్, డి.జయ పాల్‌రెడ్డి, (4) కె.మహేష్‌బాబు, (5)ఎ.వరప్రసాద్ (6), ఎం.శివయ్యలు అక్రమ నిల్వ , రవాణాకు పాల్పడినట్లు గుర్తించారు. రాప్తాడు పరిసర ప్రాం తాలకు చెందిన కార్డు హోల్డర్ల నుంచి అక్రమంగా సేకరించి బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈసి చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం , పైన పేర్కొన్న ఆరుగురు (6) నింధితులపై క్రిమినల్ కేసు నమోదు చేయించి, సీజ్ చేసిన ప్రజా పంపిణీ బియ్యం, డ్రైవర్‌లను, తరలిస్తున్న వాహనాలను రాప్తాడు పోలీసులకు అప్పగించారు.

పట్టుకుని సీజ్ చేసిన బియ్యం లారీ

గోడౌన్లలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ఘనంగా అయ్యప్ప మహా అంబులం పడిపూజ

పామిడి, జనవరి 01 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి మాలాదారులు మహాఅంబులం పడిపూజను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం మొదటి రోజును పురస్కరించుకుని ప్రతిఏటా శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో అయ్యప్ప మహాఅంబులం పడిపూజ నిర్వహించటం ఆనవాయితీగా వస్తోందని అయ్యప్ప మాలాదారులు తెలిపారు. గణపతిపూజ, గౌరీ, మహాలక్ష్మి పూజలు చేశారు. అయ్యప్ప అభిషేకం, విభూతి అభిషేకం, మయూర వాహ నంపై అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి 18 మెటికలకు శాస్త్రోక్తంగా కలశాలతో మహాఅంబులం పడిపూజను చేపట్టి అయ్యప్ప స్వామి హోమం ఆచరించారు. అయ్యప్ప మాలాదారులు అయ్యప్ప భక్తి గీతాలను ఆలపిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామిని కీర్తించగా భక్తులు పెద్దఎత్తున చేరుకుని ప్రత్యేక పూజలను చేపట్టి స్వామి వారి కృపకు పాత్రులవుతూ తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అయ్యప్పస్వామి మాలాదారులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వామి మాలాదారులు, దేవాలయం అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

18 మెట్లతో కలశాలతో పడిపూజ దృశ్యం

ప్రజాస్వామ్యం వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర కీలకం

వార్త క్యాలెండర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, జనవరి 01 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర కీలకం అని గుంతకల్లు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. వార్త జాతీయ దిన పత్రిక 2023 క్యాలెండర్లను గుంతకల్లు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆదివారం టిడిపి శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. పత్రికారం గాన్ని పరిశీలిస్తే ప్రజాస్వామ్యాన్ని అవగతం చేసుకోవచ్చని అనేకమంది భావి స్తుంటారని తెలిపారు. సమాజా భివృద్ధిలో ప్రముఖపాత్రను పోషిస్తూ పాత్రికే యులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉంటున్న పాత్రికేయ వ్యవస్థ ను ఫోర్త్‌ఎస్టేట్ అని తెలియజేస్తూ పాత్రికేయులు విలువలతో కూడిన విధులను నిర్వర్తిస్తూ వ్యవస్థలో పత్రికారంగానికి ఉన్నటువంటి కీర్తి ప్రతిష్టలను ఇనుమ డింపజేసి తమ విలువలను పెంపొందించుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలువాలని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ కోరారు.



వార్తా క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జితేంద్రగౌడ్.

నగరంలోని కళాకారుల కాలనీలోని రేమా చర్చిలో షఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- రేమా చర్చి పాస్టర్ మనషే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలో ముఖ్యంగా గడియార స్తంభం కూడాలి శ్రీకంఠం సర్కిల్ సప్తగిరి సర్కిల్ తదితర ప్రాంతాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా యువత కేరింతల నడుమ మధ్య నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. వేడుకలకు విచ్చేసిన ప్రజలతో ప్రధాన రహదారులు కిటకిటలాడాయి. ముఖ్య ంగా నగర పరిధిలోని కళాకారుల కాలనీలో ఉండే రేమా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు గనంగా జరిగాయి. చర్చి పాస్టర్ రేవ మనషే ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి పంచారు. ప్రతి సంవత్సరం రేమా చర్చి పాస్టర్ మనషే ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగానిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

కాలవకు పూల బొకేను అందిస్తున్న దండు శ్రీనివాసులు

కాలవకు పూల బొకేను అందిస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, జనవరి 1 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని పివికెకె కళాశాల వద్ద తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్ యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో శింగనమల మండలం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ అభిమానులు కార్యకర్తలు దండు శ్రీనివాసులుకు శాలువాతో సత్కరించి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వచ్చిన కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారథి, పరిటాల సునీత, పయ్యావుల కేశవ్, పరిటాల శ్రీరాములు, శ్రీధర్‌చౌదరి, ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడులను టౌన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్ మురళీలను కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో బండారు శ్రావణిశ్రీ

క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న బండారుశ్రావణిశ్రీ

గజమాలతో సత్కరిస్తున్న దివ్యాంగులు

శింగనమల, జనవరి 1 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన గృహంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీని గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చాలు, పూలమాలలు, పుస్తకాలు మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. త్వరలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ఆమె పేర్కొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న డేగల

కాలువను గజమాలతో సన్మానిస్తున్న డేగల

డేగల కృష్ణమూర్తిని సన్మానిస్తున్న అభిమానులు

శింగనమల, జనవరి 1 ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని డేగల నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో టిడిపి అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి డేగలకృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులును కలిసి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారథిని, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్‌ఛాంబర్‌లో నూతన సంవత్సర వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఛాంబర్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఉద్యోగుల సంఘం, సంస్థ కార్యదర్శి పి.రమ ఆధ్వర్యంలోజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమామో హన్‌రెడ్డి, చేత కేక్ కట్ చేయించి ఘనంగా నూతన సంవత్సర ప్రారంభ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులసంఘం నాయకులు శ్రీని వాసులు, శివశంకర్‌ప్రసాద్, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ, రవికు మార్, కమ్మన్న, ప్రతాప్‌రెడ్డి, గోవిందు, విజయ్ భాస్కర్, ఇంతియాజ్ అహ్మద్, రామాంజినమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేక్‌ను తినిపిస్తున్న దృశ్యం

ఆర్‌ఓ ప్లాంట్‌ని ప్రారంభించిన డిడి

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

నగరంలో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న అనంతపురం అర్బన్ రూరల్ బిసి బాలికల కళాశాల హాస్టల్‌కి సాహితి టన్నులెస్ జెంట ప్రతాప్‌రెడ్డి ద్వారా డాక్టర్ జికె. నాయుడు అమెరికా నుంచి ఆర్‌డి ప్లాంట్ కోసం ఒక లక్షా ఇరవై వేలు అందించారు. ఆర్‌ఓ ప్లాంట్‌ని ఆదివారం బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి ప్రారంభించడం జరిగిం ది. వసతి గృహములు, అదే విధంగా నూతన సంవ త్సర సందర్భంగా విద్యార్థినీలతో కలిసి డిడి కేక్ కట్ చేయడం జరిగింది. అదే విధంగా విద్యార్థి నీలకు శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, అనంతపురం ఏబిసి డబ్ల్యూఓ సుభాషిని, వార్డెన్లు ఆదిలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

ఆర్‌ఓ ప్లాంట్‌ని ప్రారంభిస్తున్న డిడి కుష్బూ కొఠారి

ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓల సంఘం 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం అనంతపురం జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం ఏసి గోవింద నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్, రాష్ట్ర కార్య ద ర్శి గురుప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షులు తారా చంద్రనాయక్, జిల్లా ప్రధాన కార్దయర్శి సుబ్రహ్మణ్యం, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్, జిల్లాప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా కోశాధికారి సాయి ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి భవాని శంకర్, శ్రీ సత్యసాయి జిల్లా సమగ్ర శిక్ష సీఈఓ ఓబుళపతి, కార్యాలయ కార్యదర్శి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎపిటిఎఫ్ 1938 క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

స్థానిక ఉపాధ్యాయ భవనంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ క్షులు జి.రవీంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎపిటిఎఫ్ 1938 బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చామాల అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డి, అపోలోడెంటల్ ఆసుపత్రి ఎండి డాక్టర్ జి.సుబ్బారెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ కె.కులశేఖర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. క్యాలెండర్ ఆవిష్కరణ డాక్టర్ అనిల్ వంఎకటప్రసాద్‌రెడ్డిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పివి ప్రసాద్, విశ్వనాథ్‌రెడ్డి, వెంకటరెడ్డి, సత్యప్రసాద్, రంగప్రసాద్, ఫెడరేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుభాకాంక్షలు

అనంతపురం సిటి. జనవరి 1 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ముస్లిం ఐక్యవేదిక కార్యాలయం నందు ముసి ం ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జబీన్ షేక్ నిజాం ఆధ్వర్యంలో ఆది వారం జిల్లా కమిటి, అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఏఎస్సీ అబ్దుల్ రజాక్, డాక్టర్. ఎన్. జాకీర్ హుస్సేన్, రాష్ట్ర ఎంఐవి అఫిషియల్ సోపక్స్ వర్సన్‌లకు పుష్ ప్గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రిటైర్డ్ ఎస్పీ రజాక్, ఎన్. జాకీర్ హుస్సేన్ లు మాట్లాడారు. ముస్లింల ఐక్యవేదిక రాబోవు రోజుల్లో కుల మతాలకు అతీతం గా తన సేవా కార్యక్రమాలతోపాటు హక్కుల మీద కూడా ఉద్యమించాల్సిన అవసరం ఉందనా ్నరు. దేశం, రాష్ట్రంలో రాజకీయాలలో ముఖ్య పాత్ర వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందనా ్నరు. ఈ కార్యక్రమంలో యంఐవి ఇంచార్జ్ షబ్బీర్, సలహాదారులు షేక్ ఫక్రుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు ఇక్బాల్, తాడిపత్రి నియోకజవర్గం ఇంచార్జ్ డికె. ఫయాజ్, జమాల్ నియోజకవర్గం సెక్రటరి, జిల్లా యువజన అధ్యక్షులు షేక్ మున్నా, యువజన షేక్ ఇమ్రాన్ లు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే అనంతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగా లి పద్మావతి ఆదినారాయణ నాయక్ నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెండ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంతను ఆయన నివాసంలో మర్యాదపు ర్వకంగా కలసి పుష్పగుచ్చాం అందించి నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. జిల్లా, రూరల్ మండలం,రుద్రంపేట గ్రామంలోని ప్రజలందరికిఈ నూతన సంవత్సరం ఆనం దాల సంవత్సరం కావాలని కోరుతున్నమన్నారు.

ఎమ్మెల్యే అనంతకు శుభాకాంక్షలు తెలుపుతున్న రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

ప్రజలందరికి సువర్ణ పాలన అందిస్తూన్నాం

ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలి రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి .

అనంతపురం రూరల్, జనవరి01ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆధ్వర్యంలోనూతన సంవత్సరంలో ప్రజలందరికి సువర్ణ పాలనను అందించడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రక

ముచ్చటైన జగనన్న పాలన 30 ఏళ్లు ఉండాలి..ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం జనవరి 1 ప్రభాతవార్త

ముచ్చటైన జగనన్న పాలన 30 ఏళ్లు ఉండాలి ఈ కొత్తసంవత్సరంలో కొత్త ఆనందాలతో ఆంధ్ర ప్రజలు ఉండాలని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి నిత్యం ఆలోచిస్తూంటారని,తలపిస్తూంటారని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.ఆదివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొత్తపించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఇంటి గడప దగ్గరకి వచ్చి తలుపు తట్టి 1పతేదికి ఫించన్ ఇచ్చే ప్రభుత్వం జగనన్నదేనన్నారు.ఈ వ్యవస్థ దేశంలోనే కాదు ప్రపంచంలోనే లేదని కొనియా డారు .కేవలం ప్రజల సంక్షేమంకోసం జగనన్న సచివాలయం వ్యవస్థను జగనన్న తీసుకరావడం జరిగిందన్నారు.సంక్షేమ పథకాలతో ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు.కొత్త సంవత్సరం పేదవాళ్ల ఆరోగ్యంకోసం ఫ్యామిలి డాక్టర్ల వ్యవస్థను జగనన్న తీసుకొస్తున్నారు.బీపీ మాతల్లనుండి అన్నికూడ అందుబాటులో ఉంచు తారు. చదువు,ఆరోగ్యం కోసం ఎవరూ కష్టపడకుండ చూడాలన్నదే జగనన్న అభిమతం.ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. జగనన్న మన వెంట ఉండాలంటే ప్రతి ఒక్కరు జగనన్నకు ఓటువేసి మరళ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు వైసిపి జిల్లా అధ్య క్షులు పైలా నరసింహయ్య, ఎంపిపి సునీత,జడ్పిటీసి భాస్కర్, సర్పంచు పార్వతి, వైస్ సర్పంచు వరల క్ష్మి, వైస్ఎంపిపిలు లక్ష్మి నారాయణ వైసిపి నాయకులు రమణరెడ్డి, తహశీల్దార్ మెహన్ కుమార్,ఎంపిడిఓ తేజోత్స్న, మనేరి కొండమ్మ, పూలనారా యణ స్వామి, చికెన్‌నారాయ ణస్వామి, బయపరెడ్డి, డీలర్ సత్తి, శివారెడ్డి, బుల్లే రాజ,బుల్లే సుజాత.నరేష్, ముసలన్నతోపాలు వివిదశా ఖల అదికారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

క్రొఫించన్లు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

ఇచ్చిన మాటకు కట్టుబడి లబ్దిదారులకు నూతన పిఛన్లను పంపిణీ చేస్తున్నాం - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జనవరి 1 ప్రభాతవార్త

అర్హులైన లబ్దిదారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, లబ్దిదారులకు నూతన పింఛన్లు అంద జేయడంనెంతో సంతోషంగా ఉందని, కదిరి ఎమెల్యే డా.పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కదిరి మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరి చుకుని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పెన్షన్లను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. కదిరి మున్సిపల్ పరిధిలో 290 పై చిలుకు నూతన పెన్షన్లను నేడు లబ్దిదారులకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2250 రూపాయలతో పెన్షన్లను అందజేస్తూ ప్రతి యేడాది రూ.250 చొప్పున పెంచుతూ ఈ ఏడాదికి 2750 రూపా యలను లబ్దిదారులకు అందజేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 3వేలు వచ్చే ఏడాదికి ప్రతి ఒక్కరికీ అందజేయడం జరుగుతు ందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 1000 రూపాయలు పెన్షన్ మాత్రమే ఇచ్చే వారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన జగన్‌మో హన్‌రెడ్డి 64 లక్షల మందికి రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి లబ్దిదారునికి 1వ తేదినే వాలెం టీర్లు వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తున్నా రన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా లబ్దిదారులకు ఎన్నో ఇబ్బం దులు, ఒడిదుడుకులు తెచ్చా రన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు తమ పార్టీలపై బుర దజల్లే కార్యక్రమాలు మానుకోవాలని హాజతవు పలికారు. కదిరి పట్టణంలో 20వేల కుటుంబాలు ఉన్నాయని అందులో 10వేల మందిపింఛన్ దారులకు పింఛన్లే కాకుండా వైఎస్ఆర్ ఆసరా, అమ్మఒడి, జగనన్న కాలనీల్లో 3వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తూ కదిరి నియోజక వర్గంలో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నూతన సంవత్స రంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వైస్ చైర్మన్లు రాజశేఖర్‌రెడ్డి, పిచ్చిలి శంకర, కౌన్సిలర్లు ఎంఎన్ ఫయాజ్, ఖాసీం, రాంప్రసాద్, జీలాన్, మురళీ, కన్వీనర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కనేకల్లు వైసీపీ నూతన సంబరాలు

- దేవుని ఆశీస్సులతో అందరూ ఆరోగ్యంగా ఉండాలి - శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కనేకల్లు, జనవరి 1 ప్రభాతవర్త

2023 నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాయదుర్గం నియోకవర్గం కనేకల్లు మండల కేంద్రంలో కనేకల్ పట్టణ కన్వీనర్ తిమ్మసముద్రం కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర సంబరాల కేక్‌కు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరై కాగా వైసీపీ ప్రజా ప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధుల మధ్య నూతన సంవత్సర శుభాకాంక్షల కేక్‌ను ప్రభుత్వ విఫ్ కాపు చేతుల మీదుగా కట్ చేయించి ఒకరికోకరు శూభాకాంక్షలు తెలియపర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు కేక్‌ను ఏర్పాటు చేసిన వైసీపీ మండల కన్వీనర్ తిమ్మసముద్రం కేశవరెడ్డి అభినందించి నాయకులకు, కార్యకర్తలకు నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. దేవుని ఆశీస్సులతో అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిమ్మసముద్రం కేశవరెడ్డి, టౌన్ కన్వీనర్ డాక్టర్ డి. సోమన్న, ఆర్కే బద్రి వార్డు మెంబర్ హనుమంతరావు, జిలాన్, చంద్రారెడ్డి, ఆది, సద్గురు, ఎంసి శర్మాస్ కోఆప్షన్ మెంబర్, ఫయాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహా, ఊడేగోళం గోపి, ఎస్. రఘు, జి రామకృష్ణారెడ్డి, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంబరాల్లో ప్రభుత్వ విప్ కాపు

ప్రజలంతా సంతోషంగాఉండాలంటే జగనన్న మన వెంట ఉండాలి - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

.శింగనమల, జనవరి 1 ప్రభాతవార్త

.ప్రజలందరూ సంతోషంగాఉండాలంటే జగనన్న మన వెంట ఉండాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముచ్చటైన జగనన్న పాలన రాష్ట్రంలో 30 ఏళ్లు ఉండాలని కొత్త సంవత్సరం కొత్త ఆనందాలతో ఆంధ్ర ప్రజలు ఉండాలని మన ముఖ్యమంత్రి జగనన్న ఆలోచిస్తుంటార న్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, పేద వారి ఆరోగ్యం కోసం ఫ్యామిలీ డాక్టర్ల వ్యవస్థను తీసుకొస్తున్నారన్నారు. మీ చదువు, ఆరోగ్యం కోసం ఎవరూ కష్టపడకుండా ఉండాలన్నదే ఆయన ఆలోచన అన్నారు. నేడు రాష్ట్రంలో దుష్ట చతుష్టయం అంతా కలిసి జగనన్నపై కక్ష కడుతు న్నారని, కానీ ఆ దేవుడు ఉన్నా డు ఎవరిని కాపాడాలో వారినే కాపాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఆరు మండలాల జడ్పిటిసిలు, ఎంపిపి లు పార్టీ మండల కన్వీనర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆలూరు సాంబశివారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న వైకాపా నాయకులు

నూతన సంవత్సరంలో రాష్ట్రానికి శుభాలు, లాభాలు చేకూరాలి

- ఉరవకొండ నియోజవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే మోదటి స్థానంలో నిలవాలి
- టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరంలో రాష్ట్రానికి శుభాలు, లాభాలు చేకూరాలని ఉరవకొ ండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన 2023 నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌లను కట్ చేసి అందరినీ శుభాకాంక్షలు తెలియజేయగా పలువురు ఎమ్మెల్యేను షాలువాలుకప్పి గజమాలలతో ఘనంగా సత్కరించి నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే మోదటి స్థానంలో నిలువడానికి ఈ సంవత్సరంలోనే బీజం పడలాని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలుపడి పాడి పంటలతో రైతులు, ఆకాంక్షలు నెరవేరి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మోపిడి గోవి ందు, నాయ కులు రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, బి.సి.మారెన్న, ఎర్రగుంట్ల వెంకటేశులు, ప్యారం కేశవానంద, నర్రా కేశన్న, సీతారాములు, చాబాల ఎర్రిస్వామి, ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

కేశవ్‌ను గజమాలతో సన్మానిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఎమ్మెల్యే సిద్దారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కమినర్, ఆర్డిఓ, చైర్‌పర్సన్

కదిరి టౌన్, జనవరి 1 ప్రభాతవార్త

కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డికి నూతన సంవత్సర వేడుకలను పుంస్కరించుకుని ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కదిరి ఆర్డిఓ రాఘవేంద్ర, మున్సిపల్ చైర్మన్ పరికి నజిమున్నీసా సాధిక్ దంపతులు శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ అన్ని విధాలా మేలు జరిగి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలుతెలుపుతున్న కమిషనర్, ఆర్డిఓ, మున్సిపల్ చైర్‌పర్సన్

కొత్త సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలి

- ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ - యాపిల్ పళ్లతో సత్కరించిన వైకాపా నాయకులు - మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి, తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితలకు తెలుగు తమ్ముళ్లు శుభాకాంక్షలు

పెనుకొండ, జనవరి 1 ప్రభాతవార్త

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండా లని పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ అన్నారు. ఎమ్మెల్యే జన్మదినం, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని వైకాపా నాయకులు, కార్యక ర్తలు పెద్దఎ త్తున ఎమ్మెల్యే ఇంటికి తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియ జేశారు. మరికొం దరు యాపిల్ పళ్లతో గజ మాలను తయారు చేసి క్రేన్ సహాయంతో ఎమ్మెల్యేను సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త ఏడాది ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బికె. పార్థ సారథికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొందరు అభిమానులు కేకును బికె చేత కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. అదే విధ:గా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్దయర్శి సవిత స్వగ్ర హంలో నూతన సంవతస్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియ జేశారు.

యాపిల్ పళ్ల గజమాలతో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

బికె.పార్థసారథికు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగు దేశం పార్టీ నాయకులు

సవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగు తమ్ముళ్లు

పరిటాల ఇంటి వద్ద అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

- అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత ఇంటి వద్ద జన సంద్రం కనిపించింది. ప్రతి ఏటా అభిమానులు, టిడిపి కార్యకర్తల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనవాయితగా వసోత ంది. ఇందులో భాగంగా ముందుగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. ముందుగా పరిటాల ఘాట్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లు ఇతర కుటుంబ సభ్య లు నివాళులు అర్పించారు. అనంతరం ఇంటి వద్ద అభిమానులు తీసుకొచ్చిన కేక్‌ను కట్ చేశారు. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలతోపాటు ధర్మవరం నియోజకవర్గం నుంచి వందలాది మందిగా కార్యకర్తలు, అభిమానులు వెంకటాపురం వచ్చారు. ఉదయం 10 గంటల వరకు గ్రామం లోనే నాయకులు శుభాకాం క్షలు చెబుతూ గడిపారు. అనంతరం ఎన్ఎస్ గేట్ వద్ద అభిమానులు కోరిక మేరకు కేక్ కట్ చేశారు. అలాగే అనంతపురం నగరంలోని అరవిందనగర్‌లోని ఇంటి వద్దకు వచ్చారు. అప్పటికే అక్కడ వందలాదిగా అభిమానులు సునీత,శ్రీరామ్‌ల రాకకోసం నిరీక్షించారు. వారు రావడంతో ఒక్కసారిగా డప్పులు వాయిస్తూ వేడుకల్ని ప్రారంభించారు. వందలాది మంది కార్యకర్తలు పదుల సంఖ్యలో వాహనాలు రావడంతో ఆ మార్గం ట్రాఫిక్ జామ్ అయింది. వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలక రిస్తూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున అభిమానులు విచ్చేశారు.

పరిటాలసునీత, పరిటాల శ్రీరామ్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు

నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలి

- నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
- వైసీపీ శ్రేణులు, అధికారుల నడుమ కేక్ కటింగ్, సన్మానాలు

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరంలో అందరి ఆకాంక్షలు నెరవేరి సుఖసంతోషాలు వెల్లివిరియాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని తన నివాసగృహం, ఉరవకొండలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన 2023 నూతన సంవత్సర ఆరంభం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్య కర్తలు, వివిధ శాఖల అధికారులు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌లను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యేకు గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐలు వెంకటస్వామి, రాఘవేంద్రప్ప, సత్యనారాయణ, రామకృష్ణయ్య, రామ చంద్రయ్య, వజ్రకరూరు తహశీల్దార్ అనీల్‌కుమార్, కూడేరు డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సర్కిల్ పోలీసులు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

సతీమణి భువనేశ్వరితో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

భాష వికాసానికి కృషి చేయండి - కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అనంతపురం జిల్లా శాఖ వారి 2023 నూతన వార్షిక కాలమానిని అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భాషల అభివృద్ధికి పాఠశాల స్థాయిలోనే బలమైన పునాదులు వేయాలని, భాషల పట్ల విద్యార్థులకు మక్కువ కలిగేలా కృషి చేయాలని, మాతృభాష ద్వారా జాతి ఔనత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింపజేయడమేకాక, జాతి అస్థిత్వానికి గీటురాయి అని పేర్కొన్నారు. భాషా వికాసం కోసం భాషోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌టిఎ రాష్ట్ర ప్రధాన కార్దయర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, జిల్లా గౌరవ సలహాదారులు రొద్దం రామాంజినేయులు, జిల్లా అధ్యక్షులు వై.ఆదిశేషయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్ ప్రచార కార్యదర్శి నెట్టం వెంకటేషులు, ఆర్థిక కార్దయర్శి మోతిలాల్, నాయకులు ఆదిమూర్తి, రామ కృష్ణ, ముట్టాల రామాంజినేయులు, ప్రకాష్‌రెడ్డి, తిమ్మప్పనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనంతకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

- ఎమ్మెల్యే అనంతకు శుభాకాంక్షలు తెలియజేసిన నేతలు, అధికారులు

అనంతపురం సిటీ,

జనవరి 1 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ నేతలు , అధికారులు తరలి వచ్చి శుభాకాంక్షలను తెలియజేశారు. తెల్లవారు జాము నుంచే పెద్ద ఎత్తున పార్టీ నేతలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య, జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డితోపాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు, నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజే శా రు. అదే విధంగా మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి ఆధ్వర్యం లోనవో దయ కాలనీ వాసులు గజమాలతో ఎమ్మెల్యే అనంతను సత్కరించారు. పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు, కార్పోరేట్లతోపాటు, మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ సీనియర్‌నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే అనంతను గజమాలతో సత్కరిస్తున్న వైసిపి నేతలు

పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి..! -నూతన వస్త్రాల పంపిణీలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

నగరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి వేకువజాము నుండే పనులు చేసే పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన 2023 నూతన సంవత్సర ఆరంభం వేడుకల సందర్భంగా టీడీపీ మైనార్టీ విభాగంచే పారి శుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు పగలు, రా త్రనక మన ఆరోగ్యంగా జీవించడానికి చెత్త చెదారాన్ని శుభ్రం చేస్తూ ఎంతో కష్టపడతారని వారిని ఇలా కొత్త వస్త్రాలను అం దించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు ఖలంధర్, అల్లాబకాష్, కిట్టు, జండా సలామ్, పామిడి నూర్, షమ్ము, జాఫర్, హెచ్.యునుష్, రహంతుల్లా, నూర్ తదితరులు

మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఘనంగా కంది కుంట జన్మదిన వేడుకలు

కదిరి, జనవరి 1 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, కదిరి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎంతో అట్ట హాసంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆయనకు నూతన సంవత్సర, పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. అభిమానుల మధ్య కందికుంట కేక్ కట్ చేసి కదిరి పట్టణ ప్రజలకు, నియోజకవర్గప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మోబూరి శెట్టి చంద్రశేఖర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

నూతన ఏడాదిలో ప్రజలందరికీ శుభం కలగాలి

- మాజీమంత్రి పల్లె

మాజీ మంత్రి పల్లెకు శుభాకాంక్షలు తెలిజేస్తున్న దృశ్యాలు

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘన ంగా జరిగాయి. ఈ సంద ర్భంగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల సిబ్బంది, టిడిపి నాయకులు, పుట్టపర్తి నియో జకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన తెలుగు శ్రేణులు మాజీ మం త్రి పల్లెకు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ.. ఈ ఏడాది భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆశీస్సులతో ప్రజ లందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీచేయించారు.

ప్రజా అభివృద్ధి సంక్షేమం అమలులో వార్త దినపత్రిక సహకారం వెలకట్టలేనిది

కదిరి, జనవరి 1 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ పథకాల